# The Word of Truth

# సత్యవాక్యము

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

## రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

తెలుగు — సత్యవాణి

ఆదివారము నుండి శనివారము వరకు మధ్యాహ్నం **2-30** గం॥లకు

హిందీ — సత్యసుసమాచార్

మంగళవారము, గురువారము, శుక్రవారము — 9-00 to 9-15 P.M.

శనివారము — 9-45 to 10-00 P.M.

ఇంగ్లీషు — The Voice of Truth

ఆదివారము — 10-15 to 10-30 P.M.

మంగళవారము — 9-30 to 9-45 P.M.

తమిళం — The Way of Truth

మంగళవారము — 5-30 to 5-45 P.M.

గురువారము — 6-45 to 7-00 P.M.

శుక్రవారము — 6-45 to 7-00 P.M.

మలయాళం — The Voice of Truth

మంగళవారం — 3-45 to 4-00 P.M.

శుక్రవారము — 3-45 to 4-00 P.M.

---

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికీ విన్పించండి.

తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరునామాకు వ్రాయండి:

**SATYA VANI**

**P.O. Box 80, KAKINADA - 533 001**

---

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ-1

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P.O. Box 80, KAKINADA-533 001**

*Editor* **J.C. CHOATE**

*Managing Editor* **JOSHUA GOOTAM**

*Pleading for restoration of pure New Testament Christianity.*

సంచిక **5** డిసెంబరు **1980** సంపుటి **1**

## సంపాదకీయము

## బాప్తిస్మపు సుకృతము

**(*The Merit of Baptism*)**

బైబిలు బాప్తిస్మమును బోధించుచున్నది. రక్షింపబడవలెనంటే ఒకడు బాప్తిస్మము (అనగా నీటిలో ముంచడము) పొందవలెనని అది బోధించుచున్నది (మార్కు 16:16). దేవునియందును, క్రీస్తునందును విశ్వాస ముంచునట్లు అతడు వాక్యమును వినియున్నాడనియు (రోమా 10:17; హెబ్రీ 11:6), తన పాపము లన్నిటి విషయమై మారు మనస్సు పొంది యున్నాడనియు (అపొ. కా. 17:30), క్రీస్తు దేవుని కుమారుడని అతడు మనుష్యుల యెదుట ఒప్పుకొన్నాడనియు అను దానిపై ఆధారపడి యున్నది (మత్తయి 10:32). ఇవన్నియు జరిగిన తరువాత ఒకడు బాప్తిస్మము పొందిన యెడల ప్రభువతని రక్షించును, తన సంఘముతో చేర్చును (మార్కు 16:16; అపొ. కా. 2:47).

అయితే నీటిలో ముంచబడియు లేఖనముల ప్రకారము ఎన్నడు బాప్తిస్మము పొందని వారనేకులున్నారు. వారు క్రీస్తునందు విశ్వా ముంచగానే రక్షింపబడిరనియు, తాము రక్షింపబడితిమని చెప్పుట గాను వారు బాప్తిస్మము పొందిరనియు వారికి బోధింపబడెను. ఒక డినామినేషనల్ సంఘములో చేరుటకు వారు బాప్తిస్మము పొంది వారికి చెప్పబడెను. ఇది వింతగా కనబడుచున్నను, దీని విషయమై ఇ వారికి సత్యము బోధింపబడినను వీరిలో అనేకులు మరల ముంచబడ పొందుటకు నిరాకరింతురు. ఒకే ఒక్క బాప్తిస్మము ఉన్నదిగదా యని వారు వాదింతురు. ఒకే ఒక్క బాప్తిస్మ మున్నదని బైబిలు బోధించుచుండుట సత్యమే (ఎఫెసీ 4:5). అయితే ముంచబడు లన్నియు బాప్తిస్మము కాదు. లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందవలెనంటే ఒకడు నీటిలో ముంచబడుట మాత్రమే కాదు గా అతడు సరియైన ప్రయోజనము కొరకు, పాపక్షమాపణ కొరకు, ప్రభువు సంఘములో ప్రవేశించుట కొరకు బాప్తిస్మము పొందవలె (అపొ. కా. 8:36, 39; 2:38; 2:47).

యోహాను బాప్తిస్మమును బట్టి బాప్తిస్మము పొందిన కొం రితో అపొ. పౌలు సంప్రదించుటను అపొ. కా. 19వ అధ్యాయములో మనము చూడగలము. యోహాను శిష్యులు చేసిన బోధను వారం రించిరి. అయితే క్రీస్తు ఆజ్ఞాపించినదానిని బట్టి యోహాను బాప్తి స్మము ఇంక అమలులో లేదని వారెరుగరైరి. ఈ యంశమును గూర్చిన సత్యమును పౌలు వారికి బోధించెను. "వారు ఆమాటలు వి ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి" యని బైబిలులో రికార్డు చేయబడి యున్నది (అపొ. కా. 19:5).

నేనెప్పుడు రక్షింపబడితిని? అని నిన్ను నీవే ప్రశ్నించుకో రక్షింపబడిన ఎంతకాలానికి నేను బాప్తిస్మము పొందితిని? యని మరల

ప్రశ్నించుకో. నీవు మొహమాట పడనవుసరములేదు. ఈ ప్రశ్నల కున్న యధార్థ జవాబులను నీ వెరుగుదువు. నీ వొకప్పుడు రక్షింపబడి ఆతరువాత ఎప్పుడో బాప్తిస్మము పొందిన యెడల నీవు లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందలేదని దీని యర్థము. లేదా నీవొక డినామినేషనల్ సంఘ సభ్యుడవయిన యెడల నీవు లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందలేదని యర్థము. క్రీస్తు మాటలను బైబిలు యిట్లు చెప్పుచున్నది: "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16). మరల, "రక్షింపబడిన ప్రతి వానిని ప్రభువు తన సంఘముతో చేర్చుచుండెను" అని అపో. కా. 2:47 లో మనము చదువగలము. గనుక బైబిలు క్రమము యిట్లున్నది: ఒకడు విశ్వసించును, బాప్తిస్మము పొందును, రక్షింపబడును, సంఘములో చేర్చబడును. దీనిని ఇంకా వివరించాలంటే — ఒకడు దేవుని వాక్యమును వినినప్పుడు దేవునియందును క్రీస్తునందును విశ్వసించును, తన పాపముల విషయమై మారుమనస్సు పొందును, క్రీస్తును ఒప్పుకొనును, బాప్తిస్మము పొందును. అతడు రక్షింపబడును. అట్లు రక్షింపబడిన వారినందరిని ప్రభువు తన సంఘముతో చేర్చును. అంటే, ఒకడు నిజముగా క్రీస్తునందు విశ్వసించిన యెడల, ప్రభువతని నేమిచేయవలెనని కోరునో వాటిని తప్పక చేయును. వాటిలో ఖచ్చితముగా మారుమనస్సు, ఒప్పుకోలు, బాప్తిస్మములు ఇమిడి యున్నవి.

నీవు లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందని యెడల నీవు మరల ఈసారి సరియైన కారణము కొరకు మునచడము పొందుట తెలివైనపని యగును. అప్పుడది బైబిలు బోధించుచున్న ఒకే ఒక్క బాప్తిస్మ మగును. రక్షణను గూర్చిన సందర్భములో క్షేమకరమైన మార్గము ననుసరించుట ఉత్తమము. నీవు మొదట ఒకసారి ముంచబడినను అది లేఖనముల ప్రకారము లేనియెడల నీవు రెండవసారి

ముంచబడి నప్పటిదే బైబిలు బోధించు ఒకే ఒక్క బాప్తిస్మమగును.
లేఖనముల ప్రకారము రెండుసార్లు బాప్తిస్మము పొందుట సాధ్యము
కాదు. నీవు పొందిన మొదటి బాప్తిస్మము వాక్యప్రకారము లే
యెడల అది బాప్తిస్మము కానేకాదు. అట్లే నీవు రెండవసారి పొందిన
బాప్తిస్మముకూడ వాక్యప్రకారము లేనియెడల అది బాప్తిస్మము కానే
రదు. కొందరు అనేకసార్లు ముంచబడుదురు గాని వారు పొందే
బాప్తిస్మము కాదు. వాక్యప్రకారము ఒకే ఒక్క బాప్తిస్మ మున్నది;
ప్రభువు బోధ ననుసరించి ముంచబడినప్పుడే అది బాప్తిస్మ మగును.

ముంచడము పొందినంత మాత్రముననే కలిగే సుకృతమేమియు
లేదు. కొంతమంది బోధకులు అనేకమంది ప్రజలతో మెలుగుచుం
దురు. వారందరికి సరిగా బోధించలేమనియు మరియు క్రొత్త
మార్పు జెందిన వారికి బోధించ వలసినదంతా బోధించ లేమనియు
వారెరుగుదురు. అట్టివారు ఒకడు సంపూర్తిగ గ్రహించుకోన
లేకపోయినను, లేక ఒకడు నమ్మకమైన క్రైస్తవునిగా యుండు
నట్లు సరిగ బోధింపబడక పోయినను అట్టివానికి బాప్తిస్మమియ్యక
పోవుటకంటె బాప్తిస్మమిస్తేనే మంచిది యని ఆలోచింతురు. ఒకడు
ఒకేసారి గాని లేక ఒక డజనుసార్లుగాని ముంచడము పొందినను
బాప్తిస్మము సరిగ వాక్యప్రకారము ప్రయోజనకారిగా అంటే ఆత్మ
రక్షించేదిలా ఎప్పుడు ఉండునంటే బాప్తిస్మము పొందువాడు దేవుని
చిత్తమును సరిగ గ్రహించుకొనినప్పుడు మాత్రమే. అత డతని విశ్వా
సముపై ఆధారపడి మిగిలిన ఆజ్ఞలకు లోబడుచు బాప్తిస్మము పొంది
నప్పుడు మాత్రమే అతడు పొందిన యెడల బాప్తిస్మము ప్రయో
జన కారియగును. సరియైన జ్ఞానము లేకుండా పొందే బాప్తిస్మము
విలువ ఏమియు లేదు. ముంచడము ఒక్కదానిలో ఎవ్విధమైన విలువ
గాని, సుకృతముగాని లేక రక్షించే శక్తిగాని లేదు.

నీ వెట్లు బాప్తిస్మము పొందితివి? నీవెందు నిమిత్తము బాప్తిస్మము పొందితివి? నీ బాప్తిస్మపు ఫలితమేమి? నీవు వాక్య ప్రకారము బాప్తిస్మము పొందితివా? నీవు వాక్య ప్రకారము బాప్తిస్మము పొంది దేవునికి లోబడని యెడల నీవు రక్షింపబడి క్రీస్తు సంఘములో చేర్చబడు నిమిత్తము ఆయనకు లోబడవలెనని నిన్ను హెచ్చరించ గోరుచున్నాను. ఇది తప్ప వేరే మార్గము లేదు.

---

## బాప్తిస్మ మెవరికి అవుసరము ?

### ( *Who needs Baptism?* )

క్రైస్తవ లోకములో బాప్తిస్మము అతి వాగ్వివాదాంశమై యున్నది. అయితే అన్ని వివాదములను బైబిలు ఒక్కటి మాత్రమే పరిష్కరించగలదు. ఏలయనగా అది మానవులకు బయలుపరచ బడిన దేవుని జ్ఞానము. మానవులకు బాప్తిస్మపు టవసరతను దాని ప్రాముఖ్యతను ఇప్పుడు బైబిలు నుండి తెలిసికొందము.

(I) బాప్తిస్మము మానవ కల్పితమా లేక దైవ సంకల్పమా? కొందరు బోధించే విధానమును బట్టి చూస్తే దీనిని గూర్చి మనమసలు పట్టించుకోనవసరము లేదు. అయితే బాప్తిస్మము ఎక్కడ ప్రారంభమైనది? దానినెవరు ఆజ్ఞాపించిరి?

**i)** బాప్తిస్మమిచ్చు యోహాను మారుమనస్సు నిమిత్తమై బాప్తిస్మమును ఆజ్ఞాపించెనని మన మెరుగుదుము. మన ప్రభువుకూడ ఈ క్రియకు లోబడెను. ఆయనకేమైనా పాపమున్నదని కాదు గాని నీతి యావత్తును జరిగించుటకు ఆయన బాప్తిస్మము పొందెను (మత్తయి 3:15).

**ii)** యేసు పరలోకమున కెక్కి పోవకముందు తన శిష్యులకు ఒక గొప్ప ఆజ్ఞ నిచ్చెను: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి

సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16). ఇదే ఆజ్ఞను గూర్చి మత్తయి 28:18-20 లో మనము చదువగలము. గనుక దీనిని యేసే గాని యేమానవుడును ఆజ్ఞాపించలేదని గ్రహించగలము.

II బాప్తిస్మములో ఏపదార్థము వినియోగించ బడును? మన జవాబుకొరకు బైబిలు నొద్దకే వెళ్లుదము.

i) మార్కు 1:9-11 లో యేసు యొర్దాను నదిలో బాప్తిస్మము పొందుట చూడగలము. ఆయన నీటిలోనికి వెళ్ళి మరల నీటిలో నుండి వెడలి వచ్చినట్లు మనము చదువగలము.

ii) అపొ. కా. 8:36 లో ఐతియోపీయ నపుంసకుడు, "ఇదిగో నీళ్ళు; నాకు బాప్తిస్మ మిచ్చుటకు ఆటంకమేమి?" యని అడిగెను. గనుక బైబిలు బాప్తిస్మము నీటిలో అనగా విస్తారమైన నీటిలో జరుగునని మనము గ్రహించగలము (యోహాను 3:23).

III బాప్తిస్మమును ఎవరు పొందవలెను? పసిబిడ్డలుగా యున్నపుడే అనేకులు ప్రతిష్ట చేయబడతారు. దానిని వారు బాప్తిస్మమని చెప్పుచూ యుంటారు. అయితే ఇది సాధ్యమా? ఒక పసిబిడ్డ క్రీస్తు సువార్తను విని గ్రహించుకొనగలడా? పసిబిడ్డ పాపియా? అవునని కొందరు మనకు తెలియజెప్ప ప్రయత్నింతురుగాని అది సత్యము కాదు. మన పాపములకు మననే బాధ్యులము; వాటినుండి మనము కడుగబడవలెను. పసిబిడ్డలు పవిత్రులు, నిర్దోషులు. వారికి రక్షణ అవసరము లేదు. వారు సురక్షితులే. దేవుని గ్రంధమందంతటిలోను పసిబిడ్డల రక్షణను గూర్చిన సంకల్పము ఎక్కడను లేదు. అట్లయితే బాప్తిస్మ మెవరు పొందవలెను?

బైబిలు ప్రకారము ఈ దిగువ నుదహరించినవారు బాప్తిస్మము

పొందవచ్చును: a) వాక్యము బోధింప బడినవారు b) దానిని గ్రహించుకొనినవారు c) ప్రభువునందు విశ్వసించినవారు d) తమ పాపముల విషయమై మారుమనస్సు పొందినవారు e) క్రీస్తును ఒప్పుకొనినవారు. గనుక పసిబిడ్డలకుగాని, అజ్ఞానులకుగాని ఈ ఆజ్ఞ వర్తించదని మనము గ్రహించవలెను.

IV సరిగా బాప్తిస్మమిచ్చు విధానమేది?

i) బాప్తిస్మము అను పదము 'బాప్టిజో' అను గ్రీకు పదము నుండి ఉద్భవించినది. క్రొత్త నిబంధనలో దీనికి నీటిలో ముంచుట యని అర్థము. ఈ భావముతప్ప వేరొకటి సరియైనదికాదు.

ii) చిలకరించుట, కుమ్మరించుట యనునవి బైబిలులో బాప్తిస్మముగా వినియోగింప బడలేదు.

iii) యేసు నీళ్ళలోనికి వెళ్లినట్లున్నది. చిలకరింపే సరియైనదయితే నీళ్ళలోనికిదిగి వెళ్ళుట ఎందుకు? రోమా 6:3, 4 లో బాప్తిస్మమనగా పాతిపెట్టుటయని పౌలు చెప్పుచున్నాడు. నీవు దేనినయినా పాతిపెట్టినప్పుడు దానిపై కొంచెము యిసుకమాత్రమే జల్లుదువా? లేక కొంత యిసుకను కుమ్మరింతువా? కానేకాదు. నీవొక గోతిని చేసి దాని నందులో పాతిపెట్టుదువు. బైబిలు బాప్తిస్మముకూడ అంతే; అది నీటి సమాధి.

V రక్షింపబడుటకు బాప్తిస్మము అవుసరమా? అవుసరముకాదని చాలమంది చాటుచూ యుంటారు; అనేక వ్యాసములు, గ్రంథాలు వ్రాస్తు యుంటారు. అయితే మనలను పాపము నుండి రక్షించునదేమిటి?

i) మత్తయి 26:8:—"ఇది నార క్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకులకొరకు చిందింప బడుచున్న నిబంధన రక్తము" అని యేసుక్రీస్తు చెప్పెను. యేసు రక్తము మన పాపములను కడిగివేయును.

ii) ప్రకటన 1:6:—"మనలను ప్రేమించుచు తన రక్తము వలన మనలను కడిగినవానికి" అని వ్రాయబడియున్నది. మనలను రక్షించునది ఏమిటో ఈ రెండు లేఖనములు తెలియజేయు చున్నవి.

VI మన పాపములనుండి మనము ఎప్పుడు రక్షింపబడుదుము?

i) "మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని అపొ. కా. 2:38 చెప్పుచున్నది.

"గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసి కొనుము" అని అపొ. కా. 22:16లో వ్రాయబడియున్నది. ఈ రెండు సందర్భములలోను వారు బాప్తిస్మము పొందినప్పుడు వారి పాపములు క్షమించబడెనని మనము చదువగలము.

బాప్తిస్మము మనలను రక్షించునని విపులముగా బైబిలులో ఎక్కడయినా వ్రాయబడియున్నదా? అవును!! గలతీ 3:27లో పౌలు, "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" అని చెప్పెను. పేతురు ఇట్లనుచున్నాడు: "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:21). బాప్తిస్మము మనలను రక్షించునని పేతురనుచున్నాడు. క్రీస్తులోనికి ఈ బాప్తిస్మము పొందకుండా నిర్మలమైన మనస్సాక్షి కలిగియుండుట అసాధ్యము.

నీ సంగతి యేమిటి? అది నీకవసరమా? అట్లయితే నీవెక్కడున్నను సరే ముందుకు వచ్చి దేవుని సత్యమునకు లోబడుము. నీవు క్రైస్తవుడవు మాత్రము కమ్ము. క్రీస్తు స్థాపించిన సంఘములో చేర్చబడుము.

—బాబ్ హార్డీ

# ఐతియోపీయుడు మార్పుచెందుట

**(*Conversion of the Ethiopian*)**

అపొస్తలుల కాలములో పరిశుద్ధాత్మ వలన నడిపింపబడిన వారు వాక్యమును బోధించిరి. వారు అన్నిచోట్ల ప్రకటించిన సువార్త అంతయు యేసుప్రభువు వారికిచ్చిన గొప్ప ఆజ్ఞను పట్టి యుండెను.

సౌలు అను నతడు క్రైస్తవులను హింసించు సమయమందు అపొస్తులుల కార్యములు 8వ అధ్యాయములోని సంఘటనలు జరిగెను. యెరూషలేములో గొప్ప హింస రాగా క్రీస్తు శిష్యులు లోకమందంతటా చెదిరిపోయి సువార్తను ప్రకటింప నారంభించిరి. ఫిలిప్పు అను నతడు యెరూషలేము సంఘములో పరిచారకుడుగా యుండెను. అతడు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు విశ్వసించిరి. అంతేకాదు సువార్తను నమ్మిన పురుషులును, స్త్రీలును ఆ పట్టణమందు బాప్తిస్మము పొందిరి.

సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని పేతురును, యోహానును వారి యొద్దకు పంపిరి. ఆ ఇద్దరు అపొస్తలులు సమరయకు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థన చేసిరి.

ప్రభువు దూత ఫిలిప్పునకు కనుపడి, నీవు లేచి దక్షిణముగా వెళ్ళి యెరూషలేమునుండి గాజాకు పోవు అరణ్యమార్గమును కలిసికొమ్మని చెప్పగా అతడు లేచివెళ్ళెను. అప్పుడు ఐతియోపీయుల రాణియైన కందాకే క్రింద మంత్రియై ఆమెయొక్క ధనాగారమంతటి మీదనున్న ఐతియోపీయుడైన నపుంసకుడు ఆరాధించుటకు యెరూషలేమునకు వచ్చియుండెను. అతడు తిరిగి వెళ్లుచు తన రథము మీద కూర్చుండి ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండెను. అప్పుడు ఆత్మ

ఫిలిప్పుతో, నీవు ఆ రథము దగ్గరకు పోయి దానిని కలిసికొనుమని చెప్పెను.

యెరూషలేము నుండి తిరిగి వెళ్ళుచున్న ఆ నపుంసకునికి క్రీస్తును గూర్చియు, రక్షణ గూర్చియు, పరిశుద్ధాత్మునకు అద్భుత రీతిగ బోధింప గలడు గాని క్రీస్తు యిచ్చిన ఆజ్ఞలో ఆ పని మానవులకు అప్పగింప బడెను. మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రక టించుడి యను ఆజ్ఞను క్రీస్తు తన అపొస్తలుల కిచ్చెను. వారానాడు బోధించిన వాక్యముద్వారా పరిశుద్ధాత్ముడు పని చేసెను. ఈనాడు కూడ బోధకుడు బోధించు చున్న లేఖనములద్వారా దేవుని ఆత్మ పని చేయును. ప్రకటింప బడుచున్న సువార్త నమ్ము ప్రతివానిని రక్షించు టకు దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). దేవుని దూత ఐతియో పీయుని కగుపడలేదు గాని అతడు బోధకుడైన ఫిలిప్పున కగుపడి హెచ్చరిక లిచ్చెను. సువార్త వినువానిని బోధకునితో దేవుని ఆత్మ ఈ సందర్భములో కలిపెను.

యెరూషలేములో ఆరాధించి తిరిగి ఐతియోపీయకు వెళ్ళిపోవు చున్న యతడు గొప్ప అధికారము గలవాడు. అతడు ఐతియోపీయు రాణియైన కందాకే యొక్క ఆర్ధికమంత్రి. అతడు యూదుడు లే యూదా మత ప్రవిష్టుడై యుండ వచ్చును. అతడు ప్రయాణమ చేయుచు యెషయా వ్రాసిన గ్రంథమును చదువు చుండెను గాని అ నికి క్రీస్తుని గూర్చి గాని క్రైస్తవ్యమును గూర్చి గాని ఏమియును తె యదు. అయితే అతడు లేఖనమునందు చదువుచున్న భాగమేదనగా "ఆయన గొఱ్ఱెవలె వధకు తేబడెను. బొచ్చు కత్తిరించువాని యెదు గొఱ్ఱెపిల్ల ఏలాగు మౌనముగా ఉండునో ఆలాగే ఆయన నోరు తె కుండెను. ఆయన దీనత్వమును బట్టి ఆయనకు న్యాయ విమర్శ దొరక పోయెను. ఆయన సంతానము ఎవరు వివరింతురు? ఆయన జీవ భూమిమీద నుండి తీసివేయబడినది."

సువార్తికుడైన ఫిలిప్పు ఈ నపుంసకుని రథము దగ్గరకు పరుగెత్తు కొనిపోయి అతడు ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండగా విని, నీవు చదువునది గ్రహించుచున్నావా? అని యడిగెను. అందుకా నపుంసకుడు ఎవడైనను నాకు త్రోవ చూపకుంటే ఏలాగు గ్రహింప గలనని చెప్పి, రథమెక్కి తనతో కూర్చుండుమని ఫిలిప్పును వేడు కొనెను. అప్పుడు నపుంసకుడు — ప్రవక్త యెవనిని గూర్చి యీలాగు చెప్పుచున్నాడు? తన్ను గూర్చియా, వేరొకని గూర్చియా? దయ చేసి నాకు తెలుపుమని ఫిలిప్పు నడిగెను.

"అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి అతి నికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను". యేసు జీవితములోని ప్రతి ఘట్టమును ప్రవక్తలచే ముందుగనే చెప్పబడెను. ఈ ఐతియోపీయ మనుష్యుడు సత్యారాధికుడు గనుక పాత నిబంధన ప్రవచనము లను బాగుగా నెరిగి యుండెను; ఫిలిప్పు యేసుయొక్క జననమునుండి ఆయన మరణము, పునరుత్థానము, ఆరోహణము వరకు గల కథను అతనికి బోధించెను. అతడు ఎదురు చూచుచున్న రక్షకుడు యేసే అని అతడు గ్రహించెను. యేసు పాత నిబంధన ప్రవచనముల నెరవేర్పని నపుంసకుడు గ్రహించెను. యేసుయొక్క జనన మరణములను గూర్చి అతడు చదువుచున్న లేఖనముపై ఆధారపడి ఫిలిప్పు అతనికి సువార్త బోధించెను. యేసే నిజమైన రక్షకుడని అతడు గ్రహించగానే ఆయ నను సేవింపవలెనని అతడు ఆశించెను.

యేసు చనిపోయి తిరిగి లేచిన తరువాత తన శిష్యుల కిచ్చిన గొప్ప ఆజ్ఞను గూర్చి ఫిలిప్పు ఈ ఐతియోపీయునికి బోధించెను. యేసు ఇట్లు చెప్పెను: "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువా ర్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింప బడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16).

"మీరు వెళ్లి సమస్తజనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు
కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి
వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించి
తినో వాటన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" (మత్తయి
28:19, 20). ఫిలిప్పు అతనికి క్రీస్తు సువార్తను బోధించుచు వా
త్రోవలో వెళ్ళుచుండగా నీళ్ళున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంస
కుడు — ఇదిగో నీళ్ళు; నాకు బాప్తిస్మ మిచ్చుటకు ఆటంక మేమని
అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను.

ఫిలిప్పు అతనికి క్రీస్తు సువార్తను ప్రకటించి నప్పుడు బా
స్మము యొక్క అవసరతను గూర్చి బోధించెను. మీరు మా
మనస్సు బొంది పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తు నామమున బా
స్మము పొందుడి యను పరిశుద్ధాత్ముని ఆజ్ఞను గూర్చి అతనికి తెలియ
జేసెను. ఫిలిప్పు లేఖనముపై ఆధారపడి ఈ నపుంసకునికి క్రీస్తు గూ
బోధించగా అతడు విశ్వసించెను, మారు మనస్సు బొంది బాప్తిస్మ
పొందుటకు తక్షణమే అంగీకరించెను. అయితే అతడు బాప్తిస్మ
పొందుటకు ముందు ఇంకొక సంగతిని చేయవలసి యుండెను. క్రీస్తు
నందున్న అతని విశ్వాసమును నోటితో ఒప్పుకొనవలెను. ఏల యన
"మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున
నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యు
యెదుల ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న
తండ్రి యెదుట నేనును ఎరుగ నందును" అని యేసు చెప్పె
(మత్తయి 10:32, 33). అందువలన బాప్తిస్మ మిచ్చుటకు ఆటం
మేమని నపుంసకుడు ఫిలిప్పు నడుగగా, అతడు నీవు పూర్ణ హృదయ
ములో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు యే
క్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తర మిచ్చెను

అప్పుడు ఫిలిప్పు, నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అం

ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చెను. వారు నీళ్ళలో నుండి వెడలి వచ్చి నప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను.

లేఖనముల ప్రకారము బాప్తిస్మ మనగా నీళ్ళలో ముంచబడుట యని అర్థము. విశ్వసించినవారు, తమ పాపముల విషయమై మారు మనస్సు పొందినవారు తమ పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తు నామమున ముంచడము పొందవలెను. ఇక్కడ ఫిలిప్పు నపుంసకునికి నీళ్ళలో ముంచడము యిచ్చుటను గూర్చి మనము గ్రహించి యుంటిమి. బాప్తిస్మము పొందిన తరువాత నపుంసకుడు పాప విముక్తుడై, రక్షించ బడిన వాడై సంతోషించుచు తన త్రోవను వెళ్లెను. అతడిప్పుడు క్రైస్తవుడయ్యెను. క్రీస్తు రాజ్యములోను, ఆయన సంఘములోను సభ్యుడయ్యెను. అందువలన సంతోషముతో తన ప్రయాణములో ముందుకు నాగెను.

మిత్రుడా! నీ విషయ మేమిటి ? సంతోషముతో నీ జీవితయాత్రను గడుపవలెనంటే క్రీస్తునందు విశ్వాస ముంచుము, నీ పాపములవిషయమై మారు మనస్సు బొందుము, క్రీస్తును ఒప్పుకొని, బాప్తిస్మము పొంది రక్షించ బడుము. ఇదిగో ఈరోజే అనుకూల సమయము, ఇదియే రక్షణ దినము!!

—జాషువా. గూటం.

---

# పరిశుద్ధత

## (*Sanctification*)

—జె. సి. బెయిలీ

పరిశుద్ధత యనునది బైబిలు అంశము. దీనిని గూర్చి మనము పాత, క్రొత్త నిబంధనలలో చదువగలము. పరిశుద్ధతను గూర్చి నేర్చుకొనుట అతి ప్రాముఖ్యము. ఏలయనగా బైబిలులో ఇట్లు వ్రాయబడి

యున్నది: "అందరితో సమాధానమును, పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు" (హెబ్రీ 12:14).

పరిశుద్ధత కలిగియుండుట యనగా క్రీస్తుసేవ కొరకు ప్రత్యేకింపబడుట యని అర్ధము. అహరోనును అతని కుమారులును యాజకులుగా యుండునట్లు ప్రత్యేకింపబడిరి. వారు గాక మరెవరును యాజకులుగా యుండలేదు. అన్యుడు సమీపించిన యెడల వాడు మరణశిక్ష నొందును (సంఖ్య 3:10). దేవుడే ఈ పనికి వారిని నియమించెను. మనలను క్రీస్తు పరిశుద్ధపరచెను: "పరిశుద్ధ పరచువారికిని పరిశుద్ధపరచబడు వారికిని అందరికి ఒక్కటే మూలము. ఈ హేతువు చేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడడు" (హెబ్రీ 2:11).

మనము ఎట్లు పరిశుద్ధ పరచబడుదుము? ఆయన సేవకు, ఆయన ప్రయోజనమునకు మనలను ఆయన ఎట్లు పరిశుద్ధపరచును? సత్యము వలన మనము పరిశుద్ధ పరచబడుదుము (యోహాను 17:17). దేవుని వాక్యమే సత్యమని అదే వచనము చెప్పుచున్నది. గనుక దేవుని పనికి మనము దేవుని వాక్యము వలన ప్రత్యేక పరచబడుదుము. అహరోను కుమారులు తప్ప యెవడును యాజకుడు కాలేక పోయెను. అట్లే దేవుని వాక్యము వలన ప్రత్యేకింపబడినవారే పరిశుద్ధ పరచబడినవారు. క్రీస్తునందలి విశ్వాసము ద్వారా అన్యజనులు పరిశుద్ధపరచబడునట్లు అపొ. పౌలు వారికి సువార్త బోధించుటకు ఎంచుకోబడెను (అపొ. కా. 26:18).

దేవుని వాక్యమును వినుటద్వారా విశ్వాసము కలుగును (రోమా 10:17). ఎవరైతే ఆయన వాక్యమును విందురో వారిని దేవుడు తన పనికి ప్రత్యేకించుకొనును. ఈ ప్రత్యేకత లేక పరిశుద్ధత విశ్వాసము మాత్రము వలననే (Faith alone) కాదు. I పేతురు 1:13-16లో ఇట్లున్నది: "కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప

విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి. నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి అని వ్రాయబడి యున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి.”

గనుక పరిశుద్ధత ఒక మర్మయుక్తమైన సంగతికాదు. దేవుని వాక్యము నందలి విధేయతగల విశ్వాసము వలన అది సంభవించును. దేవుని చూచునట్లు ఈ పరిశుద్ధత మనలను ఏమి కోరుచున్నది? “నిర్మల మైన మనస్సాక్షి కలిగిన వారై మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయము తోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి” (I పేతురు 3:15). ప్రభువు అనగా పరిపాలించువాడని యర్థము గనుక క్రీస్తు మన హృదయములను జీవితములను సంపూర్తిగా యేలువాడు. ఆయన తన వాక్యము ద్వారా యేలును; తన మహత్తుగల మాట చేత సమస్తమును నిర్వహించును (హెబ్రీ 1:3).

పాత నిబంధనలో లేవీ యాజకులు పశుబలుల నర్పించిరి. క్రొత్త నిబంధనలో మనము మన శరీరములను సజీవ యాగముగా అర్పించు కొందుము. ఇది సంపూర్ణ సమర్పణయై యుండవలెను, పరిశుద్ధముగా యుండవలెను (రోమా 12:1-2). దేవుని పనికొరకు మన శరీరములు మాత్రమే ప్రతిష్ఠింపబడినందున దేవుడు సంతృప్తి జెందుట లేదు. I థెస్స 5:23 లో పరిశుద్ధాత్మను ఇట్లనుచున్నాడు. “సమాధాన కర్త యగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధ పరచునుగాక. మీ ఆత్మయు, జీవమును, శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు

రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడునుగాక". గనుక మానవుడు పరిపూర్ణముగా దేవుని గ్రహించుకొనుచున్నాము. దీనిని సమర్పించుకొనవలెనని మనము గ్రహించుకొనుచున్నాము. దీనిని బట్టి ఏదైనా ఒక డినామినేషనుకు మనము సేవచేయుట అసాధ్యమగును. విభాగింపబడిన భక్తి యుండనేరదు. "ప్రభువైన నీదేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని యేసు చెప్పెను. దీనికంటె ఎక్కువగాని తక్కువగాని ఏదయినా ఉన్నయెడల అది అప వాదిని ఆరాధించినట్లగును (మత్తయి 4:10).

మనము పరిశుద్ధపరచబడిన యెడల క్రీస్తు మన ప్రభువగును. సంఘమను శరీరమునకు ఆయనే శిరస్సు. గనుక క్రీస్తు ప్రభువయి యెడల ఆయన సంఘములో సేవింపబడవలెను. సంఘమును ఆయన పరిశుద్ధపరచెను (ఎఫెసీ 5:26). ఆయన సంఘమును ఎట్లు పరిశుద్ధప చెనో పౌలు మనకు చెప్పుచున్నాడు: వాక్యమను ఉదకస్నానము చేత ఆయన దానిని పరిశుద్ధపరచెను. దేవుడు అహరోనును, అతని కుమారులను యాజకులుగా ప్రతిష్ఠించినప్పుడు వారు తప్ప మరెవ యాజకులుగా ఉండనేరలేదు. యేసు తన సంఘమును కట్టెను. అది ఒకే శరీరము (ఎఫెసీ 4:4). వాక్యమను ఉదకస్నానము చేత ఆయన తన సంఘమును వేరుచేయును. యుగ యుగములవరకు మానవుల ఆయనను సంఘములో మహిమపరచునట్లు తన సంఘమును ఆయ ప్రత్యేకపరచెను (ఎఫెసీ 3:21). విశ్వాసుల సార్వజనిక యాజకత్వము ప్రొటెస్టాంటు నవరణోద్యమము యొక్క అతి ప్రాముఖ్య సూత్రమై యుండెను. అది లేఖనముల ననుసరించి యున్నందున ఆసూత్రము స యైనది. ఈనాటి డినామినేషనల్ లోకమును వీక్షించగా ఈ సూత్ర మును కించెత్తుకూడా వారు పాటించుట లేదని గ్రహింపగును. ఇప్పు మనము రెండు లేఖన భాగములను చదువుకొందము: "యేసుక్రీ ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మసంబంధమైన బలులనర్పించుట

పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు మీరును సజీవమైన రాళ్ళవలెనుండి ఆత్మసంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు" (1 పేతురు 2:5). దేవునికి అనుకూలములగు బలుల నెవరు అర్పింతురు? పాత నిబంధన కాలములో అహరోను కుమారులర్పించిరి. క్రొత్త నిబంధన కాలములో క్రీస్తు సంఘము, క్రీస్తు సంఘ సభ్యులు అర్పింతురు. యేసు తన సంఘమును పరిశుద్ధ పరచెను. వేరొక దానిని దేనిని ఆయన పరిశుద్ధపరచ లేదు. అట్లయినప్పుడు దేవునికి పరిశుద్ధ బలుల నర్పించు బాధ్యత ఈ సంఘమునకున్నది. అది దేవుని కనుకూలములగు పరిచర్య.

మన యాజకత్వము పరిశుద్ధమైనది. మనము పరిశుద్ధజనమై యున్నామని I పేతురు 2:9లో వ్రాయబడియున్నది. మనము దేవుని సొత్తయిన ప్రజలమై యున్నాము. చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయునట్లు మన క్రియలుండవలెను. సంఘములో ప్రభువైన యేసుక్రీస్తుకు మన శరీరాత్మలు సంపూర్ణ విధేయత కలిగియుండుటయే మన కర్తవ్యము.

కొరింధులోని సంఘమునకు పౌలు ఇట్లు చెప్పెను: "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు - నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యున్నాను. వారు నా ప్రజలై యుందురు. కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినై యుందును; మీరు నాకు కుమారులును కుమార్తెలునై

యుందును అని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు. ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి. గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము" (2 కొరింథీ 6:14-18; 7:1).

ఒకే ఒక్క క్రియనుబట్టి పరిశుద్ధత రాదుగాని మనము జీవించునంతకాలము దానికొరకు ప్రయాస పడవలెను. క్రీస్తు ద్వారా మనము దేవునికి ప్రతిష్ఠత చేయబడవలెను. ఆయన వాక్యమునకు విశ్వాసముతో లోబడిన యెడల ఇది సాధ్యమగును. సంఘములో పరిచర్య జరిగించబడవలెను. పౌలుద్వారా పరిశుద్ధాత్మ ఇట్లనెను: "మీ శరీర బలహీనతనుబట్టి మనుష్యరీతిగా మాటలాడుచున్నాను; ఏమనగా అక్రమము చేయుటకై అపవిత్రతకు అక్రమమునకు మీ అవయవములను దాసులుగా ఏలాగు అప్పగించితిరో, ఆలాగే పరిశుద్ధత కలుగుటకై యిప్పుడు మీ అవయవములను నీతికి దాసులుగా అప్పగించుడి...అయినను ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులై నందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము; దాని అంతము నిత్యజీవము" (రోమా 6:19-22). పరిశుద్ధతకలిగి మనమందరము నడుచుకొనునట్లు దేవుడు మనకు సహాయము చేయునుగాక; ఏలయనగా పరిశుద్ధత లేకుండా యెవడును దేవుని చూడనేరడు !!

---

## క్రొత్త నిబంధన సంఘము

### ( *The New Testament Church* )

"మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవు" అని క్రీస్తు చెప్పెను (మత్తయి 16:18).

## I సంఘమనగా యేమిటి?

1) సంఘమను పదము ఎక్లీషియా అను గ్రీకు పదము నుండి ఉద్భవించినది. పిలువబడినవారని దాని యర్థము.
2) అది క్రీస్తు శరీరము (కొలస్స 1:18).
3) అది దేవుని కుటుంబము (1 తిమో 3:15; ఎఫెసీ 2:19).
4) అది దేవుని యొక్కయు క్రీస్తు యొక్కయు రాజ్యము (ఎఫెసీ 5:5).
5) అది సత్యమునకు స్థంభమును ఆధారమునై యున్నది (1 తిమో 3:15).

## II క్రొత్త నిబంధనలో అది యేమని పిలువబడెను?

1) నా సంఘము అని ప్రభువు చెప్పెను (మత్తయి 16:18).
2) సంఘము (అపొ. కా. 8:1).
3) దేవుని సంఘము (అపొ. కా. 20:28; 1 కొరింథి 1:1, 2).
4) క్రీస్తు సంఘములు (రోమా 16:16).
5) క్రీస్తు శరీరము (ఎఫెసీ 4:12).
6) జ్యేష్ఠుల సంఘము (హెబ్రీ 12:23).

## III సంఘ సభ్యులు ఏమని పిలువబడిరి?

1) శిష్యులు (అపొ. కా. 20:7).
2) పరిశుద్ధులు (1 కొరింథి 1:2).
3) దేవుని ప్రియులు (రోమా 1:3).
4) సహోదరులు (1 కొరింథి 15:6).
5) దేవుని కుమారులు (రోమా 8:14).
6) దేవుని పిల్లలు (1 యోహాను 3:1).
7) దేవుని వారసులు (రోమా 8:17).

8) రాజులైన యాజకులు (1 పేతురు 2:9).

9) క్రైస్తవులు (అపొ. కా. 11:26; 1 పేతురు 4:16).

లేఖనముల ప్రకారమున్న ఈ నామములను మాత్రమే నీవు ధరించుకొని యున్నావా ?

IV సంఘము ఎప్పుడు స్థాపించబడెను ?

1) అంత్యదినములలో, యెరూషలేములో (యెషయా 2:2-4).

2) 'ఆ రాజుల కాలములో' (దానియేలు 2:44).

3) యోహాను కాలమందు అది సమీపముగా యుండెను (మత్తయి 3:1, 2).

4) దాని రాకడకొరకు క్రీస్తు శిష్యులు ప్రార్థించిరి (మత్తయి 6 : 9, 10).

5) 'నా సంఘమును కట్టుదును' అని క్రీస్తు చెప్పెను (మత్తయి 16 : 18).

6) కొంతమంది శిష్యుల జీవితకాలములోనే అది రావలసి యుండెను (మార్కు 9:1).

7) శిష్యులు దానిలో ప్రవేశించి యుండలేదు (మత్తయి 18:3).

8) దేవుని రాజ్యము రాబోవుచున్నదని క్రీస్తు చనిపోవకముందు చెప్పెను (లూకా 22:18).

9) దేవుని రాజ్యము శక్తితో రావలసి యుండెను (మార్కు 9 : 1). ఆత్మ వచ్చినప్పుడు శక్తి రావలసి యుండెను (అపొ. కా. 1:8).

10) ఈ షరతులన్నియు క్రీస్తు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకోస్తుదినమునాడు నెరవేరెను (అపొ.కా. 2:1-4).

V ఒకడు సంఘములో ఎట్లు ప్రవేశించును?

1) అతడు సువార్తను వినవలెను (రోమా 10:13-19).
2) క్రీస్తునందు విశ్వాస ముంచవలెను (అపొ. కా. 16:31).
3) తన గత పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను (లూకా 24:47; అపొ. కా. 17:30).
4) క్రీస్తునందలి విశ్వాసమును ఒప్పుకొన వలెను (రోమా 10:8-10).
5) క్రీస్తులోనికి బాప్తిస్మము పొందవలెను (గలతీ 3:27; రోమా 6:3). అట్లు ఒకడు దేవుని కుటుంబములోనికి జన్మించును (యోహాను 3:5).

VI బాప్తిస్మములో ఏమేమి ఇమిడి యున్నవి?

1) నీళ్ళు (మత్త 3:11).
2) విస్తారమైన నీళ్ళు (యోహాను 3:23).
3) నీటిలోనికి దిగుట (అపొ. కా. 8:38).
4) నీటిలో సమాధి, పునరుత్థానములు (రోమా 6:4; కొలస్స 2 : 12).
5) నీటిలో నుండి వెడలి వచ్చుట (అపొ. కా. 8:39; మత్తయి 3:16). నీవు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందితివా? ఆలోచించుకో. నీవు క్రొత్త నిబంధన సంఘ సభ్యుడవా?

VII రక్షణ ఎక్కడ ఉన్నది?

1) రక్షణ క్రీస్తులో ఉన్నది (అపొ. కా. 4:12).
2) రక్తముచే కొనబడిన సంస్థ గనుక రక్షణ సంఘములో యున్నది (అపొ. కా. 20:28; 1 కొరింథీ 6:20).
3) క్రీస్తు సంఘమునకు రక్షకుడని పౌలు చెప్పెను గనుక రక్షణ సంఘములో యున్నది (ఎఫెసీ 5:23). వెలుపల ఉన్న వారి కేవాగ్దానము లేదు.

4) సంఘములో మానవుడు దేవునితో సమాధానము కలిగి యుండును గనుక దానిలో రక్షణ యున్నది (ఎఫెసీ 2:16). మానవుడు దేవునితో సమాధానము కలిగి యుండ వలెను.

5) రక్షింపబడిన వారిని ప్రభువు తన సంఘముతో చేర్చును గనుక సంఘమునకు వెలుపల మానవుడు రక్షింపబడలేడు (అపొ. కా. 2:47). రక్షణ పొందుటకు, సంఘములో ప్రవేశించుటకు ఉన్న షరతులు ఒకటే.

6) సంఘము దేవుని కుటుంబమై యున్నది. దేవుని కుటుంబమునకు వెలుపల యెవడును రక్షింపబడ జాలడు (1 తిమో 3:15). ఆయన కుటుంబమునకు వెలుపల దేవునికి పిల్లలున్నారనుట ఆత్మీయ వ్యభిచార మగును.

7) ఇశ్రాయేలీయులను ఒక మాదిరిగ గమనింతము (1 కొరింథీ 10:2-6) :

a) ఎర్ర సముద్రము దాటుట బాప్తిస్మమునకు గురుతు (1 కొరింథీ 10:2).

b) అరణ్యములో ఇశ్రాయేలీయులు సంఘమునకు గురుతు (అపొ. కా. 7:38).

c) యొర్దాను నది దాటుట మరణమునకు గురుతు.

d) కానాను దేశము పరలోకమునకు గురుతు.

e) కానాను (పరలోకములో) ప్రవేశించుటకు వారు అరణ్యము (సంఘము) గుండా వెళ్ళవలసి వచ్చెను.

f) గనుక చివరిగా పరలోకములో చేరుటకు మనము సంఘము ద్వారా వెళ్ళవలెను. వేరొక మార్గమున ప్రవేశించుటకు ప్రయత్నించవద్దు.

రక్షణను నీవు సరియైన స్థానమందు వెదకుచున్నావా?

VIII క్రీస్తులోను, ఆయన సంఘములోను యేమి ఉన్నది ?

1) పాపక్షమాపణ (ఎఫెసీ 1:7).
2) రక్షణ (2 తిమో 2:10).
3) విమోచన (కొలస్స 1:14).
4) దేవుని కృప (2 తిమో 2:1).
5) దేవుని వాగ్దానములన్ని (2 కొరింథీ 1:20).
6) ఆత్మీయాశీర్వాదములన్ని (ఎఫెసీ 1:3).

ఈ ఆశీర్వాదములు లేకుండా ఎవడైన రక్షింపబడగలడా ? అవన్నియు క్రీస్తులోను, ఆయన శరీరమైన సంఘములోను ఉన్నవి (ఎఫెసీ 1 : 22, 23; కొలస్స 1 : 18). ఈ ఆశీర్వాదముల ననుభవించునట్లు ఒకడు సంఘములో ప్రవేశించుట యెట్లు ? (రోమా 6 : 3; గలతీ 3 : 27). మీకు సమీపముగాయున్న క్రీస్తు సంఘమును దర్శించండి, లేదా మాకు తెలియ జేయండి !!

—(*WAB*)

## సిద్ధపరచబడిన పేరు

మంచి పేరు ప్రఖ్యాతిగలిగి జీవించాలని అన్ని తరగతులు గల అన్ని రంగాలలోని వారికి ఆశ ఉంటుంది. కొందరు కేవలము తమ పేరు సంపాదనకొరకే పనులన్నియు చేయుదురు. మరికొందరు తమకు అప్పగింపబడిన బాధ్యతను నెరవేర్చుటలో పనులన్నియు నమ్మకముతోను, త్యాగముతోను చేయుచున్నందున పేరు పొందుచుందురు.

ఇట్టి సందర్భములో రెండు వివిధ సంగతులను గూర్చిన చరిత్రను బైబిలు తెలియజేయుచున్నది.

1. బాబెలు గోపురము (ఆది కా. 11:1-9).
2. అబ్రాహాము పిలుపు; (ఆది కా.. 12:1-3)

బాబెలు గోపురమును కట్టబూనినవారు పేరు సంపాదించుకొనుటకు గొప్ప కట్టడమును కట్టి అందు నిర్భయముగా బ్రతకాలనుకొన్నారు. అయితే వారి అహంకారము గల స్వార్థపు పనిని దేవుడు విచ్ఛిన్నపరచి, చెదరగొట్టెను. అందువలన వారు బుద్ధిహీనులని పేరు పొందిరి.

అబ్రాహాము సాత్వీకముగలవాడై దేవునికి భయపడుచు దేవుని చిత్తానుసారమైన సేవ చేయుటకై తన్ను తాను సమర్పించుకొని విధేయతతో పనిచేయుచున్నందున దేవుడే "నీ నామము గొప్ప చేయుదును" అనెను. అందువలన వేలకొలది సంవత్సరములు జరుగుచున్నను సర్వదేశ, సర్వకాలములందు అబ్రాహామును అతని సంతతివారున్ను భూమి మీద గొప్ప చేయబడుచునే ఉన్నారు. మరియు అబ్రాహాము విశ్వాసులకు తండ్రి యని పేరుగాంచెను.

ఒకడు అహంకారమను అంధత్వముచే ఆవరింపబడి తన పేరును పైకి తెచ్చుకొనుటకై మిక్కిలి ప్రయాస పడుచుండును. నిజమునకు అహంకారబలముతో భూసంబంధమైన పేరును కొంతవరకు సంపాదించ గలిగినను దానికి స్థిరత్వముండదు. పరమందసలు కానరాదు. అయితే మరియొకడు దేవుని చిత్తమునకు విధేయుడై తన కొరకు కాక తన పొరుగువారి ప్రయోజనము కొరకు జీవించువాడు పర సంబంధముగా శాశ్వతమైన పేరు పొందును.

ఒకని వలన ఒకడు మహిమ పొందగోరువారు ఆత్మీయముగా నశింతురు (యోహా 5:44, 12:43).

తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గించబడును, తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును (మత్త 23:12).

—పాల్ గూటం

గొల్లవిల్లి

# మౌనముగా నుండు సమయము

## ( *A Time to keep Silence* )

'ప్రతిదానికి సమయము కలదు' యను సొలొమోను సూక్తిని గ్రహ్యము చేసుకొని, దానిని అనుసరించిన యెడల అది మన కెంతయో శ్రేయస్కరము. "తనకు పట్టని జగడమునుబట్టి రేగువాడు దాటిపోవు చున్న కుక్క చెవులు పట్టుకొను వానితో సమానుడు." కుక్క మనపై పడిన యెడల మనము దాని బారినుండి తప్పించుకొనుటకు ప్రయత్నించుటలో మన మేమి చేసినను సమంజసమేగాని మన కెలాంటి హానియు చేయకయున్న దానిజోలి మన కేల? మనకు సంబంధములేని విషయములలో తల దూర్చుట, దాటిపోవుచున్న కుక్క చెవులు పట్టుకొనుట వంటిదే. అప్పుడది కాటువేయ వచ్చునేమో?

గనుక "ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను" (యాకోబు 1 : 18). అందువలన మాటలాడునపుడు నిదానమును, అవసరము లేనపుడు మౌనము వహించుటకు నేర్చుకొనవలెను. ఏలయనగా మౌనము సులభముగా అలవాటు చేసికొనగలుగు గొప్ప సద్గుణము. మూర్ఖుడు తన మౌనము వలన జ్ఞానిగా యెంచబడును. అట్టివాడు పెదవులు మూసికొనగా మహా వివేకియని యెంచబడును. మితముగా మాట్లాడువాడు తెలివిగలవాడు. అది రహస్యములను దాచిపెట్టును. వ్యాజ్యములను అణచివేయును.

నీవు ప్రశాంతముగా వేచియున్నచో, బహుశః అప్పుడు మాట్లాడవలసిన ఆవశ్యకతయే ఉండకపోవచ్చును. కొన్నిసార్లు మౌనమే అతి శక్తివంతముగా పనిచేయును. 'మౌనము' చెలరేగి పోరాడనై యున్న యుద్ధభూమిలో నిశ్చలముగా నిలువబడియున్న సైన్యమువంటిది. పోరాడువారితో చేతులు కలుపుట సులభమే గాని ఆపుటకష్టము. గనుక శాంతిని చేకూర్చుటకు మౌనము గొప్ప సాధనము. గనుక ఈ సాధనమును సమయోచితముగా ప్రయోగించుటకు ప్రయాసపడుము.

"యెహోవా, నా నోటికి కావలి యుంచుము. నా పెదవుల ద్వారమునకు కాపు పెట్టుము" (కీర్తనలు 141:3). ★

# దేవునికి సమస్తమును సాధ్యమా?

## (*Is everything possible for God?*)

1. అబద్ధమాడుట (I సమూ 15:29) 2. దాక్షిణ్యమును క
యుండుట (II దిన 19:7) 3. లంచము పుచ్చుకొనుట (II దిన 19:7
4. ఆడిన మాట తప్పుట (కీర్త 146:6) 5. పాపము చేయుట (యోహా
8:46) 6. పక్షపాతము చూపుట (అపో. 10 : 34) 7. అన్యాయ
చేయుట (హెబ్రీ. 6:10). ఈ విషయములు దేవునికి అసాధ్యమే!

"నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధు
యుండుడి. మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశ
మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచినవాడు
శుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు
శుద్ధులై యుండుడి" (I పేతురు 1:14-16). —S. P. ద

---


S A T Y A W A K K U
P.O. Box 80
KAKINADA - 533 001


**BOOK-POST**
Printed Book only

To
..............................................
..............................................
..............................................